### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 141

# దేవ స్వభావము నందు పాలివారగుట

## TO BE PARTAKERS OF THE DIVINE NATURE

2 పేతురు 1:3-4, తన మహిమను బట్టియు, గుణాతిశయములను బట్టియు, మనలను పిలిచిన వానిని గూర్చిన అనుభవ జ్ఞానము మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయ చేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన క్రీస్తును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములను, అత్యధికములైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమునందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకుని దేవ స్వభావమునందు పాలి వారగునట్లు వాటిని మీకు అనుగ్రహించెను. దానిని గురించి దేవుని ప్రవక్త ఏమి చెప్పియున్నాడో వినండి. నీవు పరిశుద్ధాత్మను పొందనంత వరకు నీవు మార్పు చెందలేదు. బైబిలు ఆరీతిగా చెప్పినది. పేతురు రక్షించబడి శుద్ధీకరించబడిన తరువాత అపవిత్రాత్మలను వెళ్ళగొట్టుటకు, సువార్తను ప్రకటించుటకు అతనికి అధికారము యివ్వబడెను. పరిశుద్ధాత్మ పొందనంతవరకు అతడు పరివర్తన చెందియుండలేదని యేసు తేటగా అతనికి చెప్పెను. ఆయన అన్నాడు, నీ మనస్సు తిరిగిన తరువాత నీ సోదరులను స్థిరపరచుము (లూకా 22:31-32) ఆయన శత్రువులకు అప్పగించబడిన రాత్రి అతడు మార్పు చెందనంతవరకు, ఏ మనిషియు నిజముగా పరివర్తనము చెందియుండలేదు, పరివర్తన చెందినపుడు మాత్రమే పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిని నియంత్రించును. అది చేయుట వారి కిష్టములేదు.

ఇప్పుడు పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిలో ఒక రీతిగా తనకైతాను తప్పుగా ప్రవర్తించు ప్రతి వ్యక్తిని తన దైవ సంబంధమైన గుణశీలములోనికి వచ్చునట్లు ఆయన చేయును, కారణము అది నిన్ను నడిపించే ఒక ఆత్మయైయున్నది. తన స్వభావమునకు లోబడునట్లు నిన్ను తీసుకుని వచ్చును. దానిని నీ స్వభావమునకు లోబడునట్లు నీవు తేలేవు. దాని స్వభావమునకు నీవు లోబడునట్లు అది చేయును మరియు పరిశుద్ధాత్మ నీవు దైవ స్వభావముతో జీవించునట్లు, దానిని చేయుటకు ప్రేమించునట్లు నిన్ను చేయును ఓ, పరిశుద్ధాత్మ నీలోనికి వచ్చినపుడు నీవు లోక కార్యములను ఎలా విడిచి పెడతావో కదా, అది నిన్ను ఎలా శుద్ధీకరించి కడుగుతుందో కదా (యోహాను 3:3), మరియు ఆయనను వెంబడించు కోర్కెను నీలోయుంచును, ఒక దాహము, దానికొరకు మరి ఎక్కువ దాహము,

దానితో నిన్ను నీకు స్నానము చేయును.

ఆయన యదార్ధములను పైకి తెచ్చును. మరియు ఒక వ్యక్తి యొక్క స్వభావము మార్పు చెందనంతవరకు, ఆ వ్యక్తి దేవుని వాక్యమును చూడగలుగునట్లు నీవు చేయలేవు. మనుపటి ఆ స్థితి నుండి ఒక దేవుని కుమారుడుగా, అతని స్వభావము మారినపుడు, పరిశు ద్ధాత్మ అతనిలోనికి వచ్చును.

దయచేసి ఆత్మకు మరియు మనస్సుకు మధ్య తేడాను వివరించండి. మంచిది, ఇప్పుడు అది కఠినమైనది, మొదటి సంగతి, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను బిరుదులు ఒకే వ్యక్తికి చెందినవి. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ వలె నీవు మూడంతల వ్యక్తియైయున్నావు. ఆయనే యేసుక్రీస్తు, నీవు ఆత్మ, శరీరము, మరియు మనస్సుయైయున్నావు. కాని నిన్ను చేయుటకు ఆ మూడు కావలసియున్నవి. వాటిలో కేవలము ఒకటి కలిగియుండుట ద్వారా, నీవు నీవుకాదు. నిన్ను చేయుటకు ఆమూడు కావలసియున్నవి.

నిన్నటి దినమున నేను చెప్పినట్లుగా, ఇది నా చెయ్యి, ఇది నా వ్రేలు, ఇది నా ముక్కు, ఇవి నా కన్నులు, కాని నేను ఎవరిని? ఇవన్నియు చెందియున్న నేను ఎవరిని? అదే నాలోపటవున్నదై. అదే జ్ఞానము.

ఈ కన్నులు ఈ చేతులు, ఈ శరీరము ఈ రోజున వున్న రీతిగా ఇక్కడ నిలబడినట్లైతే, ఇంకనూ నేను... నా శరీరము ఇక్కడ వుండవచ్చు. కాని నేను వెళ్ళి పోయి వుండవచ్చు. అదే నేను. నాలో ఏమున్నదో, ఎవరున్నారో అది వెళ్ళిపోయినది. ఆ భాగము మనస్సుయైయున్నది. ఆత్మ మనస్సు యొక్క స్వభావమైయున్నది. పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చినపుడు అది ఏమియూ చేయదు. కాని... అది నీ మనస్సును భిన్నమైన ఆత్మగా చేయును మరియు ఆ ఆత్మ మనస్సు మీదవున్న వేరైన స్వభావమైయున్నది. కాబట్టి నీ ఆత్మ నీ మనస్సు యొక్క స్వభావమైయున్నది. మొదటగా నీవు అల్పబుద్ధి, చెడు, ద్వేషమ, అసూయ, మరియు కలహములతో వున్నావు. ఇప్పుడైతే నీవు ప్రేమగా, తియ్యగా, దయగా వున్నావు.... భేదమును గమనించారా? అది నీ స్వభావమైయున్నది. మనము... నేను దానిని ఏమని పిలుస్తానంటే, అది మార్పు చెందిన నీ ఆత్మయైయున్నది. పాత ఆత్మ చనిపోయినది. (యెహెజ్కేలు 8:20), మరియు నూతన ఆత్మ అనగా నూతన స్వబావము నీలోకి జన్మించియున్నది.

నీ మెదడు నీ జ్ఞాపకము కాదు, అది నీలో వున్న నీ మనస్సు, నీ జ్ఞానమైయున్నది. చూశారా? నీ మెదడు ఒక పదార్థపు ముద్ద మరి కొన్ని కణముల సముదాయమైయున్నది. దానికై దానిలో ఏవిధమైన జ్ఞానము లేదు. దానికి ఒకవేళ జ్ఞానముంటే అది అక్కడ పడియున్నంత కాలము, నీవు చనిపోయియున్నా, బ్రతికియున్నా అది ఇంకనూ పనిచేస్తుంది. కాని అది నీ మెదడు కాదు, అది నీలోపల ఉన్న మనస్సుయై యున్నది.

మరియు నీ మనస్సు యొక్క స్వభావమే నీ ఆత్మయైయున్నది. నియంత్రించునది ఆ మనసు యొక్క ఆత్మయే. శరీరమును నియంత్రించునది మనస్సే. (యాకోబు 3: 1-8) చూశారా? అక్కడే నీవున్నావు.

ఇప్పుడు ఒక మనిషి యొక్క ఆత్మ అనగా అతని శరీరము కాదు. అది ఆత్మయైయున్నది, ఆత్మ మనస్సుయొక్క స్వభావమైయున్నది. మరియు ఒక మానవుని స్వభావము...మనము చనిపోయియున్నామని ఆయన చెప్పినపుడు, అది మనము చనిపోయినామని, మన జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నదని, పరిశుద్ధాత్మతో మనము ముద్రించబడి యున్నామని లేఖనము మనకు తేటగా చెప్పుచున్నది (కొలస్సీ 3:1-4). ఇప్పుడు నీ శరీరము చనిపోయినదని కాదు. నీ మనస్సు యొక్క స్వభావము చనిపోయినది. చూశారా? స్వభావము, అదే ఆత్మయైయున్నది. నీవు తిరిగి జన్మించినపుడు, నీ ఆత్మయొక్క స్వభావము దేవుడైయున్నాడు. (తీతు 3:4-7) అది అలా కాని యెడల, ఆస్వభావము లోకమునకు చెందినదైయున్నది. ప్రారంభించబడినది ఏదైనా అది అంతం కావలసియున్నది. అందుచేత నీవు నిత్యజీవమును కలిగియుండే ఒకే ఒక మార్గము, ఎన్నడూ ప్రారంభించబడని జీవమును కలిగియుండుటయే. తరువాత నీవు జన్మించినపుడు నీ జీవితము ప్రారంభమైనది. తరువాత దేవుడు నాసికా రంధ్రములలోనికి జీవాత్మను ఊదినపుడు నీవు జీవించు ఆత్మగా మారావు. తరువాత అప్పుడు నీవు ప్రారంభమయ్యావు (ఆది 2:7) కాని నీవు. నీలో వున్న ఆస్వభావము, సహజంగానే లోక సంబంధమైనది. దేవునికి విరోధమైనది (ఎఫెసీ 2:1-3).

కాని అక్కడవున్న లోపట ఆత్మ, ఆ ఆత్మ మీదనే దేవుడు పనిచేయుచున్నాడు. చూశారా? ఆమనస్సు యొక్క ఆత్మ ఆయనతో సమ్మతించినట్లు, ఆయన పొందగలిగినచో, అప్పుడు ఆస్వభావము చనిపోతుంది. లోకము మరియు లోకములోని వాటిని ప్రేమించుట అనే స్వభావము చనిపోతుంది. కారణము, నీవు లోకమునకు గాని లోకములో వున్న వాటిని గాని ప్రేమించినట్లయితే, దేవుని ప్రేమ నీలో ఉండదు. (1 యోహాను 2:15-17) చూశారా!

ఒక మనిషి తప్పక తిరిగి జన్మించవలసియున్నది. కాబట్టి ఈ స్వభావము చనిపోవలసియున్నది. అప్పుడు దేవుని స్వభావము నీలోనికి వచ్చి జీవించును (1 పేతురు 1:22-23). ప్రారంభము లేనిది మరియు ఎన్నడూ అంతము కానిది ఒక్కటేయున్నది. అది దేవుడే.

అందుచేతనే ఆయన మరణ పునరుద్ధానములలో పాలివారగుటకు ఆయన నామములోనికి మనము బాప్తిస్మము పొందియున్నాము. అట్లు మనము తిరిగిలేపబడి, మనము నూతన జీవమును పొందియున్నామని, ప్రాచీన పురుషుడు చనిపోయాడని, లోకమునకు సాక్ష్యమిచ్చుచున్నాము ఆ మొదటి స్వభావమును సమాధిచేసియున్నాము (రోమా 6:3-6),

చూడండి, ఆ మొదటి స్వభావము వెళ్ళిపోయినది, మరియు ఇప్పుడు మనము

ఆయన స్వభావమైయున్నాము. ఆయన మనలో జీవించును. మనము మన చిత్తమును జరిగించము. కాని ఆయన చిత్తమును మనము జరిగించెదము (లూకా 6:46-49) మన స్వంత తలంపులను తలంచము. మనస్సే ఆలోచించునది, క్రీస్తుయేసులోని మనస్సు ప్రతి విశ్వాసిలోనూ ఉన్నది (ఫిలిప్పీ 2:5-11). చూశారా? అక్కడ ఆత్మ ఉన్నది. దానిని గూర్చియే మనము మాట్లాడుచున్నాము. ఇప్పుడు ఆభాగమును గూర్చియే నేను ఆలోచించుచున్నాను. అది మనలోనే ఉన్నది. అదే ఆత్మ.

పౌలును చూడండి పౌలు గొప్ప వేదాంత పండితుడైయున్నాడు. కాని, అతడు ఆవాక్యమును ముఖాముఖికిగా కలుసుకున్నప్పుడు (యేసు) అది అతనిని బ్రతికించినది. (అ.కా. 22:1-16) అతడు వెంటనే జీవమును పొందెను. కారణము అతడు అలా వుండుటకు నిర్ణయించబడినాడు. అతడు వాక్యములో భాగమైయున్నాడు. మరియు వాక్యము, వాక్యమును చూచినపుడు, అది అతని స్వభావమైయున్నది. ఆచారసంఘములలోని కోళ్ళ యొక్క అరుపులు అతని మీద ఏ ప్రభావమును చూపలేదు. అతడు వాక్యమును చూసియున్నాడు. అది అతనిలో భాగమైయున్నది. అతడు ఒక పక్షిరాజుయైయున్నాడు. అతడు కోడిపెట్టకాదు. అతడు వాటితో కలిసి అక్కడ ధాన్యపు కొట్టు దగ్గరయున్నాడు. కాని, అతడు ప్రారంభము నుండియే పక్షిరాజుయై యున్నాడు.

అదే మాదిరిగా నేను ఒక చిన్న కథను విన్నాను. అది దైవ దూషణగా వుండదని భావించుచున్నాను. ఒకసారి ఒక బాతు ఒక కోడిపెట్ట క్రింద పుట్టియున్నది. ఆబాతు పిల్లకు ఏమియు అర్ధమగుటలేదు. ఆచిన్న బాతుపిల్ల వింతగా తమాషాగా కనబడుచున్నది. ఆ మురికి, అదంతా దానికి ఏమియు అర్ధమగుట లేదు. అవన్నియు ధాన్యపు కొట్టుదగ్గర ఆడుకొదుచున్నవి. కాని ఒక దినమున ఆకోడిపెట్ట తన చిన్న పిల్లలను ఆధాన్యపు కొట్టు వెనుకకు తోడుకొని వెళ్ళినది. ఆకోడి పిల్లలలో వున్న బాతుపిల్లకు అక్కడ నీటివాసన తగిలినది. అప్పుడు ఆబాతుపిల్ల పరుగు పరుగున వేగముగా ఆనీటి యొద్దకు వెళ్ళినది. ఎందుకని? ఇదివరకు ఎన్నడూ అది ఒక నీటి గుంటలో వుండలేదు. కాని అది ప్రారంభము నుండియే ఒక బాతుయైయున్నది. అది చేయవలసిన ఒకే పని తన్నుతాన ఎరుగుటయే.

ఒక విశ్వాసి కూడా అదే విధముగా యున్నాడు, అతనిలో ఏదో వున్నది. అతడు ముఖాముఖిగా దేవుని కలుసుకున్నపుడు, తన్ను తాను అతడు తెలుసుకుంటాడు. అతనిలో యున్న విత్తనము బ్రతికించబడుతుంది. ఓ, అది నిజము, మరియు అతడులోక సంబంధమైన కార్యముల నుండి ఎగిరిపోతాడు. అవి అతనికి చనిపోయినవిగా వుంటాయి కాని ఆనిజమైన దానిని మనము ఒక్కసారి పట్టుకున్నపుడు ఏదో మనలను జీవింపచేయు, ఆచిన్న విత్తనము జీవించును. (మత్తయి 13:37-38, లూకా 8:11) అప్పుడు లోక

సంబంధమైన కార్యములన్నియూ అక్కడే తిన్నగా కుళ్ళిపోవును. వాటిపట్ల ఇంకా ఎంతమాత్రము మనకు ఆశ వుండదు.

మరియు భాషలతో మాటలాడుట, పరిశుద్ధాత్మను పొందియున్నారనుటకు గుర్తుకాదని నేను ఇంతకు ముందు చెప్పియున్నాను. అది కాదండి వారు భాషలతో మాటలాడుట గాని లేక ప్రవచించుటకు గాని, ఆవ్యక్తి దేవునిని అడగవలెనని నేను సలహా ఇచ్చియున్నాను. కారణము అది స్వభావమైయున్నది.

మొదటిగా నేను ఆవ్యక్తి యొద్దకు వారి జన్మస్థానమును కనుగొంటాను, మరియు వారు ఏ గురుతు క్రింద పుట్టియున్నారో, వారి పుట్టుక ఏమైయున్నదో వారికి చెబుతాను. సహజమైన ప్రకృతిలో ఒక నిర్ణీతమైన వరుసలో అది వారిని ఏమార్గములో వుంచినదో చూస్తాను. అప్పుడు వారు తిరిగి జన్మించినపుడు వారు ఇక్కడ మెరక స్వభావములో ఉన్నారు. తరువాత, నీవు ఈ స్వభావములోనికి నిన్ను కనుగొన్నపుడు, అది లోపలి భాగము మనస్సాక్షిల మనస్సాక్షి లోపల... బయట అంతటా మనస్సాక్షి నిన్ను ఒక మార్గములో నడుపుతుంది, అది నీ సహజమైన పుట్టుక, అప్పుడు వారు దేనికి సిద్ధమౌతారు, అది వారిని దేనిలో ఉంచుతుంది? ఒక నాలుగు క్రింద, ఒక చీల్చబడిన స్థితిలో వారిని ఉంచుతుంది. ఏమి చేయాలో వారికి తెలియదు. వారంటారు, నేను ఇది చెయ్యాలని దేవుడు కోరుచున్నాడు.

లోపల ఓ, దేవుని వాక్యముతో అది వరుసగా వుంటుంది. మరియు దానిని చేయుటకు వారు ప్రారంభిస్తారు. మొదటి విషయము మీకు తెలుసా! సాతాను బయటి నుండి అన్ని విధములైన లోపమును దానిలో వారికి చూపించును. అప్పుడు వారంటారు, మంచిది, నేను వూహిస్తాను...చూశారా! వారు సాతాను మాట విన్నారు. చూశారా! నీలోపలయున్న ఏదో దానిని తీసుకోవలసియున్నది. నీలోపల వున్నదే అదే లేఖానాను సారమైయున్నది. మరియు సాతానుని ఎక్కడా నిలబడనియ్యవద్దు ఆరీతిగా అక్కడ నిలబడి నిన్ను కొట్టుట వాడి విధి. కాని నీవు వాడి మాట వినవద్దు.

దేవుని ఆత్మచేత తిరిగి జన్మించిన వ్యక్తి దానిని సహించలేడు, అతడు బారులలో కొంత వెలుగునిచ్చు వాడుగా ఉంటాడు. కాని అక్కడ నుండి త్వరగా బయటకు వచ్చేస్తాడు. అక్కడ ఒక స్త్రీ అతనిని లాలన చేయవచ్చును. అతని చుట్టూ పడవచ్చును. కాని అతడు తన తలను మరలా ప్రక్కకు తిప్పుకుంటాడు. అతడు అక్కడి నుండి త్వరగా బయటపడతాడు. ఎందుకుని? అతడు ఒక పావురము. ఇది నిజము. నీవు అతనిని వెర్రివాడిగా చేయలేవు, కారణము అతడు ఎవరో ఎరుగును. నా గొర్రెలు నా స్వరము వినును, ఒక అన్యుని అవి ఎంతమాత్రము వెంబడించవు. (యోహాను 10:27-30) ప్రారంభము నుండియే అతడు పావురమైయున్నాడు. నేను దానిని గూర్చియే

మాట్లాడుచున్నాను. అది నిజమైనది ఏదో అతనిలో లంగరు వేయబడియున్నది.

ఒక దినమున యేసు, నడుచుకొంటూ వస్తున్నాడు, యోహాను అన్నాడు, ఇదిగో లోకపాపములు మోసికొని పోవుచున్న దేవుని గొర్రెపిల్ల, నిజమైన ప్రాయశ్చిత్తము (యోహాను 1:27-34), (మత్తయి 3:13-17). ఒక సామాన్యమైన వ్యక్తి నది యొద్దకు నడిచివస్తుండగా, ఏదేను తోటనుండి క్రిందకి ప్రారంభమైన ప్రతి గొర్రె ఆయనకు ముందు నీడగా ఉన్నది.

"యోహాను, అది నీకు ఎలా తెలియను? ఏ ఒక్కటియు నేను తేడాగా చూచుటలేదు. అని వారన్నారు. కాని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. దేవుని ఆత్మ పావురము వలె ఆయనకు మీదకు దిగివచ్చినపుడు, ఒక స్వరము ఈలాగు చెప్పినది. ఈయన నాప్రియ కుమారుడు, ఈయన యందు నివశించుటకు నేను ఆనందించుచున్నాను".

పావురము మరియు గొర్రెపిల్లను గమనించండి చూశారా! అవును. ఒక తోడేలు అక్కడ నిలబడియున్నట్లయితే ఏమిటి? మంచిది, ఆపావురము దానిమీదకు వెళ్ళియుండేది కాదు. దేవుడు తన్నుతాను ఒక పావురముతో గుర్తింపచేసుకొను చున్నాడు. ఆకాశ పక్షులన్నిటిలో అది అతి సాధువైనది, ఆయన కుమారుడు ఒక గొర్రెవలె వున్నాడు, భూమి మీదనున్న జంతువులన్నింటిలో అది అతి సాధువైనది. ఒక గొర్రెపిల్ల, మరి ఏ యితర స్వభావము దానితో కలువదు.

గమనించండి, పావురము గొర్రెపిల్ల మీదకు వచ్చినపుడు, అది ఆయనను నడిపించునది. ఆయన కోరినట్లుగా కాదు, తండ్రి కోరినట్లుగా ఆయనను నడిపించెను. (1యోహాను 5:19 - 30) ఆ విధంగానే ఒక నిజమైన గొర్రెపిల్ల ఈ దినమున వున్నది, ఓ, తన వాక్యము ద్వారా. మాత్రమే దేవుడు నడిపిస్తాడని నీకు తెలియదా! అదే ఆయన దండము. గమనించండి, ఏమీ జరిగియుండలేదు. కాని యోహాను అన్నాడు, మిగిలిన వారెవ్వరూ దానిని చూడలేదు. కాని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. నేను దానిని చూసాను. ఇదిగో లోకపాపములు మోసికొని దేవుని గొర్రెపిల్ల అని పరిచయము చేయుచున్నాడు.

ఆచిన్న పావురము ఎలా ఎగురుతుందో గమనించండి? అది ఎలాంటి భిన్నమైన పక్షి. చూశారా! దానిలో ఏవిధమైన చేదు వుండదు. అది ఒక కాకి తిన్నట్లుగా తినలేదు. చూశారా? దానిలో చెడులేదు. అది నీటిలో స్నానము చేయవలసిన పనికూడా లేదు. కారణము దానిలోపలే ఏదో కలిగియున్నది, అది లోపల నుండియే బయటకు దానిని కడిగివేయును. ఒక క్రైస్తవుడు కూడా ఆవిధంగానే చేయుచున్నాడు. ఆవిధముగానే దేవుడు పావురము వలె తనకు తాను ప్రాతినిధ్యము వహించుకొనుచున్నాడు. చూశారా? కారణము యేసు ఒక చిన్న గొర్రెపిల్ల వలె ప్రాతినిధ్యం వహించాడు. ప్రకృతిలో మీరు ఎల్లప్పుడూ దేవుని కనుగొంటారు. మరియు నడిపించబడగోరు గొర్రెల వలె దేవుడు మనలను

పోల్చియున్నాడు. (యోహాను 10:1-30)
మీరు ఎన్నడైనా అక్కడ గమనించారా?, గొర్రెపిల్లను నడిపించుటకు పావురము దిగివచ్చుట, మరియు పావురము ఆయనను వధించు వాని యొద్దకు నడిపించెను. పావురము? ఇప్పుడు ఆగొర్రెపిల్ల... పావురము ఏ యితర జంతువులపైకి దిగి యుండేది కాదు. కారణము ఆరెండు ఒకే స్వభావమును కలిగియుండవలసియున్నది. చూశారా? పావురము ఒక తోడేలు మీద దిగియుంటే అది గుర్రుమని గురకపెట్టేది, అప్పుడు పావురము ఎగిరిపోయి ఉండేది. మంచిది, అది యిప్పుడు అదే విధముగా ఉన్నది. మన తప్పుడు మార్గములను బట్టి, పరిశుద్ధాత్మ త్వరగా మన మీదనుండి ఎగిరిపోవును. అది ఒకే స్వభావము కలిగి యుండవలసియున్నది. ఆకాశపు పక్షి పావురము, భూమి మీద అతి సాధువైన జంతువు గొర్రెపిల్ల. అవి రెండు ఒక దానితో ఒకటి ఏకీభవించును. మరియు పరిశుద్ధాత్మ మన మీదకి వచ్చినపుడు మనలను నూతన సృష్టిగా మార్చును (2 కొరింథి 5:17). అప్పుడు ఆయన మనలను నడపగలడు. కాని మనము అదే పాత జీవితమును జీవించుటకు ప్రయత్నించినట్లయితే, అది పనిచేయదు. అది ఏమాత్రము పనిచేయదు.

మొదటి దినమున ఒక యవ్వనస్థుడు నన్ను అడిగాడు, బ్రెన్‌హాము సోదరుడా? నేను ఫలానా ఫలానా అమ్మాయిని తప్పక వివాహము చేసుకోవలసియున్నది అన్నాడు.

నేనన్నాను, ఆమె గూర్చి నీవు ఎంత ఆలోచించియున్నావు.

అతడన్నాడు, ఓ, ఆమెను నేను ప్రేమించుచున్నాను.

నేనన్నాను, నీవు ఆమె లేకుండా జీవించలేనట్లయితే, నీవు ఆమెను తప్పక వివాహము చేసికొనుట మంచిది. కాని ఆమె లేకుండా జీవించగలిగినట్లయితే, ఆమెను వివాహము చేసుకోవద్దు. కాబట్టి కాని అది నిన్ను చంపబోవుచున్నట్లైతే, నీవు తప్పక ముందుకు వెళ్ళి ఆమెను వివాహము చేసికొనుట మంచిది అన్నాను. కాబట్టి నేను అతనికి ఏమి చెప్పుటకు ప్రయత్నించుచున్నానంటే, నీవు ఆమెను అంతగా ప్రేమించినట్లయితే... ఇప్పుడు, ప్రస్తుతానికి వివాహానికి ముందు ప్రతిదీ చక్కగా సొగసుగా వుంటుంది. కాని వివాహమైన తరువాత, అప్పుడు జీవితము యొక్క శ్రమలు, శోధనలులోనికి వస్తాయి. అప్పుడే మీరు ప్రేమ గలిగి ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. ఆమెయందు నీవు నిరాశపడినపుడు, నీయందు ఆమె నిరాశపడినపుడు మీరు ఇంకనూ ఒకరినొకరు అర్థము చేసుకోవాలి.

అది క్రీస్తుతో కూడా ఆవిధముగానే యున్నది. చూశారా! నీవు ఆయనను ఎంతో ప్రేమించవలసియున్నది. చివరకు నీవు ఆయనను ఏదైనా అడిగినపుడు ఆయన దానిని నీకు యివ్వక పోయినా అది కొంచెము కూడా మనలను కదిలించరాదు. ఎందుకని? మరియు నీవు దానిని చేయగలిగే ఒకే మార్గము, ఆయన దైవ స్వభావములో

పాలివారగుటయే. అప్పుడు ఆయన దానిని నీకు ఎందుకు యివ్వలేదో నీవు గ్రహించగలవు. దైవ స్వభావములో పాలి వారగుట.

ఇక్కడ చూడండి, దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈవాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని (పేతురు 1:3-4) చూశారా! అది ఎవరికి? అది సంఘమునకు, క్రీస్తులోయున్నవారు ఈ కార్యములన్నింటిపైగా హెచ్చించబడియున్నారు. తన్నుతాను హెచ్చించుకొనలేదు, గాని క్రీస్తు అతనిని పైకెత్తియున్నాడు. క్రీస్తు ఆత్మ నీలో కలిగియున్నట్లయితే, నీవు పైనుండి వచ్చిన వాడవు. అపుడు నీవు ఇక్కడ ఒక క్రొత్త వ్యక్తివై యున్నావు (పేతురు 1:14-23). కాని నీవె ఎక్కడి నుండి వచ్చావో, ఆ స్థలము యొక్క స్వభావమును నీవు కలిగియున్నావు, అదే నేను చెప్పుటకు ప్రయత్నించుచున్నది.

ఒక రోమీయుడు ఇక్కడకు వచ్చి తన తలను గోకుకొనును. ఒక జర్మనీ దేశస్తుడు ఇక్కడకు వచ్చును. ఒక అమెరికా వాడు అక్కడకి వెళ్ళును. ఎందుకని? నీవు ఏ దేశము నుండి వచ్చావో ఆ దేశముల ఆత్మలను నీవు కలిగియున్నావు. అదే మనలను లోకమునకు ఎంతో భిన్నముగా చేయుచున్నది. నీవు పైనుండి వచ్చియున్నావు. (యోహాను 17:6-14) నీవు పుట్టియున్నావు. నీవు మరొక రాజ్యము యొక్క పౌరుడవై యున్నావు (ఫిలిప్పీ 3:20- 21) మీరు దానిని నమ్ముదురా? నిన్ను దేవుని రాజ్యము యొక్క పౌరునిగా చేయుటయే, అదే పరిశుద్ధాత్మయైయున్నది.

ఇప్పుడు నీవు దేవుని రాజ్యము యొక్క పౌరుడవైనట్లయితే, అది నిన్ను ఎలా ప్రవర్తించునట్లు చేస్తుంది. దేవుని రాజ్యములో దేవుడు చేసినట్లుగానే, ఇప్పుడు, దేవుడు తన రాజ్యములో ఏమి చేస్తాడు? పరిశుద్ధత, నీతి, తలంపులలో పరిశుద్ధత, మనస్సులో పరిశుద్ధత, శక్తి, ప్రేమ, నశించిన వారి యొద్దకు వెళ్ళుట, రోగులను స్వస్థపర్చుటం, సూచక క్రియలు చేయటం, గొప్ప కార్యములు చేయటం, అప్పుడు నీవు లోకమునకు వెర్రివానిగా కనబడతావు. వాళ్ళంటారు వారు మతిపోయినవారు. చూశారా?. కానీ నీవు ఆరాజ్యము యొక్క పౌరుడవు.

అందుచేత, మనము ఇక్కడ పరదేశులమును, యాత్రికులమునై యున్నాము. ఇది మన నివాస స్థలము కాదు. కాని మనము ఒక పట్టణము కొరకు వెదుకుచున్నాము. దాని శిల్పి, నిర్మాణకుడు దేవుడే (హెబ్రీ 11:10) అందుచేత నీవు పైనుండి జన్మించినపుడు, దేవుని నుండి దిగివచ్చిన పరిశుద్ధాత్మను నీవు కలిగియుంటావు, అది నీస్వభావమును మార్చివేయును. నీ సహోదరి నీ తల్లి, నీ మంచి స్నేహితుడు ఆరీతిగా బట్టలు వేసుకొనినప్పటికీ నీకేమి కాదు, కాని పైనుండి దేవుని ఆత్మ ద్వారా తిరిగి జన్మించిన క్రైస్తవుడు, పైనుండి వచ్చినవాడు, వారి ఆత్మ మరొక రాజ్యమునకు చెందియున్నది. ఓ,

దాని గూర్చి నేను ఎంతో ఆనందించుచున్నాను. పరిశుద్ధాత్మ యొక్క సామాన్యత, దానిని వెంబడించటం, దానిని వెంబడించటం, దానిని కనిపెట్టటం, అది ఎలా ప్రవర్తించుతుందో, అలాగే నిన్ను ప్రవర్తించునట్లు చేయును.

దేవుడు ఒక మానవ హృదయంలోనికి పరిశుద్ధాత్మ అనే వ్యక్తిగా (అనగా క్రీస్తు) దిగివచ్చి నివశించుటకు మునుపు, అతడు మారు మనస్సు పొందలేదు. అతడు ఎవరికి చెందినవాడోనని చూపుటకు గానూ, అతడు తప్పక ఆయన నామములో, నీటిలో బాప్తీస్మము పొందవలెను. (అ.కా. 2:37-41) తరువాత అతడు యేసు రక్తములో కడగబడవలసియున్నది. మరియు పరిశుద్ధాత్మ అగ్ని మరియు పరిశుద్ధాత్మ దేవుని యొద్దనుండి దిగివచ్చి పాపము యొక్క ఆశనంతటిని, లోక స్వభావము నంతటిని అతనిలో కాల్చివేయును. అందుచేత అతడు సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపమును చేసినట్లయితే.. (హెబ్రీ 10:26-27).

అప్పుడు మరలా బైబిలు చెప్పుచున్నది, దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు, పాపము చేయజాలడు, పాపము చేసే మార్గము అతనికి లేదు (యోహాను 3:9, 5:16) ఒకే సమయములో అతడు పాపిగా మరియు విమోచించబడిన వాడుగా ఎలా ఉండగలడు? చూశారా? ఓ తన రక్తము ద్వారా ఆయన మనలను విమోచించెను. (ఎఫెసీ 1:7) తన ఆత్మ ద్వారా మనలను శుద్ధిచేసి, తరువాత మనలో జీవించుటకు వచ్చుచున్నాడు. (ఎఫెసీ 2:19-22). అది సంఘము, ఇప్పుడు అది సంఘశాఖ కాదు, సంఘము.

దేవుని చేత సృజించబడిన పరిశుద్ధ రక్తము, రక్తము అనగా జీవము. దేవుని సృష్టి, యేసు దేవుని సృష్టికి ప్రారంభమైయున్నాడు (కొలస్సీ 1:13-16) ఓ మీరు దానిని చూశారా? సృష్టిలో దేవుడు చేసినది... ఆయన ఆత్మయైయున్నాడు, బైబిలు చెప్పుచున్నది, ఆయన సర్వ సృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఆయన ఎలా ఆరంభమయ్యాడు, ఒక స్త్రీ యొక్క గర్భములో, అది ఏమిటి?

ఈ గ్రుడ్డి ప్రజలు సర్పము యొక్క సంతానమును ఇక్కడే ఎందుకు చూడరు చూశావా? అవ్వ, భూమి మీద ఉంచబడినది. సాతాను ఆమెను ముట్టక పూర్వమే దేవుడు వారితో అన్నాడు, మీరు విస్తరించి భూమిని నింపుడి (ఆది 1:28) కాని సాతాను లోనికి వచ్చినది. ఆదాము కుమారుడైయుంటే, అపుడు ఆదాము అక్కడే దేవుని నుండి తిన్నగా దిగివచ్చినవాడు. నీవు నీ తల్లిదండ్రుల స్వభావమునే తీసుకొంటావు. మరియు నీవు తిరిగి జన్మించినపుడు నీపరలోకపు తండ్రి యొక్క స్వభావమును తీసుకొంటావు. నీపరలోకపు తండ్రి వాక్యపు గుణలక్షణమైయున్నాడు. లేక నీతండ్రి యొక్క గుణ లక్షణం వాక్యమైయున్నది. నీవు సంఘశాఖల కొరకు వాక్యమును ఎలా త్రోసివేయగలవు?

మరియు ఒక వ్యక్తి దేవుని నుండి పుట్టినపుడు, ఒక దేవుని స్వభావమును

కలిగియుండవలసినది. అతడు దేవుని వలె వుండవలసియున్నాడు. అతడు దేవునిని గౌరవించును, అతడు దేవుని వాక్యములో భాగమైయున్నాడు.

1. తప్పిపోని దేవుని వాస్తవాలు. పేరా. 75-76
2. బద్దలైనతొట్లు 640726.జు) పేరా. 65.
3. ప్రశ్న - జవాబు (61-1015వీ) ప్రశ్న. నెం. 157, సి. బడి. పేజి. 676.
4. ఇప్పుడు చెరలో ఉన్న ఆత్మలు. పేజి. 6-9.
5. కరుణ సంపన్నుడయిన దేవుడు. పేరా. 51-53
6. ప్రశ్నలు-జవాబులు (61-0830వీ) సి.ఐ.డి. పేజి. 1075 పేరా. 59-61
7. హెబ్రీ 6వ మరియు 7 అధ్యా. పేజి. 266.
8. గొర్రెల కాపరులకే ఎందుకు కనబడవలెను? పేరా. 199-2004
9. నాయకత్వము (65-1207( పేరా. 93-95.
10. ఒక పరిపూర్ణ మనుష్యుని వ్యక్తిత్వము. పేజి. 8-9, 13.
11. పరిశుద్ధాత్మ ఎందుకొరకియ్యబడెను? పేరా. 147-149.
12. ముంచుకొచ్చుచున్న తుఫాను. పేరా. 84.
13. భవిష్య గృహము. పేరా. 18-45.
14. క్రీస్తు వధువు యొక్క అదృశ్యవాక్యత. పేజి. 34.

Translated by: pastor. DANIEL KASTUPALLI,

KRISHNA DIS. ,ANDHRA PRADESH,

INDIA.